RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in








సంపుటి -13 సంచిక - 413 | 28 ఆదివారం జూన్ 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--


# రెండేళ్లలో 500 నగరాలకు భారత్ ట్యాక్సీ సేవలు

- గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన కేంద్రమంత్రి
- రాబోయే రెండేళ్లలో దేశంలోని 500కు పైగా నగరాలకు సేవలు విస్తరించనున్నట్లు ప్రకటన
- ఈ జులై 31 లోపు ఏడు ప్రధాన నగరాల్లో కార్యకలాపాలు ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- డ్రైవర్లను భాగస్వాములుగా చేసే సహకార నమూనాతో ఈ ప్లాట్‌ఫామ్ పనిచేస్తుందన్న అమిత్ షా
- 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే ప్రధాని మంత్రాన్ని సాకారం చేస్తున్నట్లు వ్యాఖ్య

## : అమిత్ షా




రవాణా రంగంలో సహకార స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో 'భారత్ ట్యాక్సీ' దేశవ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించబోతోందని కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. రాబోయే రెండు సంవత్సరాల్లో దేశంలోని 500కు పైగా నగరాలు, పట్టణాల్లో ఈ సహకార మొబిలిటీ ప్లాట్‌ఫామ్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన స్పష్టం చేశారు. నేడు గుజరాత్‌లో భారత్ ట్యాక్సీ సేవలను అధికారికంగా ప్రారంభించిన సందర్భంగా అమిత్ షా ఈ కీలక ప్రకటన చేశారు.గుజరాత్‌లోని అన్ని ప్రధాన నగరాల్లో టూ-వీలర్లు, ఆటో-రిక్షాలు, ఫోర్-వీలర్లు అనే మూడు విభాగాల్లోనూ భారత్ ట్యాక్సీ సేవలు అధికారికంగా ప్రారంభమయ్యాయని అమిత్ షా తెలిపారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా సేవలు అందిస్తున్న ఈ ప్లాట్‌ఫామ్, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టిందని వివరించారు. ఈ సంస్థ జాతీయ విస్తరణలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని ఆయన అభివర్ణించారు.విస్తరణ ప్రణాళికల గురించి వివరిస్తూ.. రాబోయే నెలల్లో దేశవ్యాప్తంగా భారత్ ట్యాక్సీ వేగంగా కార్యకలాపాలు ప్రారంభిస్తుందని ఆయన అన్నారు. "ఈ వేదిక నుంచి నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. రాబోయే ఏడాదిన్నర నుంచి రెండేళ్లలోపు, మేము 500కు పైగా నగరాలకు చేరుకుంటాం. దేశంలో సేవలు అందని ప్రదేశమంటూ ఉండదు" అని అమిత్ షా నొక్కి చెప్పారు. జులై 31వ తేదీలోగా నాగ్‌పూర్, పుణే, ముంబై, లక్నో, చండీగఢ్, జైపూర్, కోల్‌కతా వంటి ఏడు కీలక నగరాల్లో సేవలు ప్రారంభమవుతాయని ఆయన వెల్లడించారు.భారత్ ట్యాక్సీ ప్రత్యేకత సహకార నమూనా అని అమిత్ షా తెలిపారు. ఇందులో డ్రైవర్లు కేవలం కాంట్రాక్టర్లుగా కాకుండా సంస్థలో వాటాదారులుగా, సభ్యులుగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. "ఇప్పటికే సుమారు ఏడు లక్షల మంది 'సారథులు' (డ్రైవర్-సభ్యులు) భారత్ ట్యాక్సీ కుటుంబంలో భాగమయ్యారు. ఈ రోజు మీరు కూడా ఈ కుటుంబంలో చేరడం చాలా సంతోషంగా ఉంది" అని గుజరాత్‌లో కొత్తగా చేరిన సభ్యులను ఉద్దేశించి అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన 'సహకారం ద్వారానే శ్రేయస్సు' అనే మంత్రాన్ని సాకారం చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామని అమిత్ షా పేర్కొన్నారు. మొబిలిటీ, రవాణా రంగాల్లో సహకార ఉద్యమాన్ని విస్తరించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. భారత్ ట్యాక్సీలో చేరడం ద్వారా డ్రైవర్లు తమ శ్రేయస్సు, గౌరవం, భద్రతకు మార్గం సుగమం చేసుకున్నారని ఆయన అన్నారు. భవిష్యత్తులో భారత రవాణా రంగంలో భారత్ ట్యాక్సీ ఒక ప్రధాన సహకార సంస్థగా ఎదుగుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.


## బీజేపీ నెక్స్ట్ టార్గెట్ తెలంగాణ

### : రాంచందర్ రావు



పశ్చిమ బెంగాల్ లో మమతా బెనర్జీ కంచు కోటను బద్దలు కొట్టి అధికారంలోకి రావడంతో దేశ వ్యాప్తంగా బీజేపీ నేతలు, కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తోంది. తెలంగాణ బీజేపీ శ్రేణుల్లో సైతం ఫుల్ జోష్ నెలకొంది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు మాట్లాడుతూ... తెలంగాణలో విజయఢంకా మోగించడమే బీజేపీ నెక్స్ట్ టార్గెట్ అని స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచే ఈ విజయానికి నాంది పలుకుతామని, వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ విజయం సాధించి చూపెడతామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి వచ్చినా సరే.. బీజేపీని ఓడించడం ఎవరి తరం కాదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రేపు హైదరాబాద్‌కు వస్తున్నారని తెలిపారు. మరోవైపు వరంగల్ లో రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ మాట్లాడుతూ... బీజేపీ జాతీయ నాయకత్వం మొత్తం తెలంగాణ వైపే చూస్తోందని అన్నారు. ఈనెల 29న నితిన్ నబీన్ వరంగల్‌లో పర్యటిస్తారని, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బూత్ లెవెల్ కార్యకర్తల సదస్సులో పాల్గొంటారని వెల్లడించారు. బీజేపీని కాదని కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయిందని అన్నారు.

## ఇల్లు అప్పగించినా, నష్టపరిహారం చెల్లించాల్సిందే: సుప్రీం తీర్పు



గృహ కొనుగోలుదారుల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఫ్లాట్ నిర్మాణంలో జాప్యం జరిగినప్పుడు, దానిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బిల్డర్ నుంచి నష్టపరిహారం కోరే హక్కు కొనుగోలుదారులకు ఉంటుందని స్పష్టం చేసింది. కేవలం ఫ్లాట్‌ను స్వీకరించినంత మాత్రాన, ఆలస్యానికి సంబంధించిన నష్టపరిహారం పొందే హక్కు రద్దు కాదని అత్యున్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. ఈ తీర్పు రియల్ ఎస్టేట్ రంగంలో వినియోగదారుల హక్కులను మరింత బలోపేతం చేసింది.జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 2016లో జాతీయ వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ (ఎన్‌సీడీఆర్‌సీ) ఇచ్చిన తీర్పును పక్కనపెట్టి, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కేసును పునర్విచారణకు స్వీకరించింది. "నిర్మాణ జాప్యానికి సంబంధించిన నష్టపరిహారం అనేది ఫ్లాట్ అప్పగించడానికి ముందు కాలానికి వర్తిస్తుంది. కేవలం ఫ్లాట్‌ను స్వాధీనం చేసుకున్నంత మాత్రాన, ఆ జాప్యానికి పరిహారం కోరే హక్కును కొనుగోలుదారులు కోల్పోరు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఢిల్లీకి చెందిన టి.కె.ఎ. పద్మనాభన్ అనే వ్యక్తి, అభియాన్ కోఆపరేటివ్ గ్రూప్ హౌసింగ్ సొసైటీపై 2005లో దాఖలు చేసిన కేసు విచారణ సందర్భంగా ఈ తీర్పు వెలువడింది. ఫ్లాట్ అప్పగింతలో తీవ్ర జాప్యం జరిగిందని ఆయన వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు. అయితే, ఒప్పందంలోని ఆర్బిట్రేషన్ క్లాజ్‌ను ప్రాతిపదికగా తీసుకుని కింది కోర్టులు ఈ కేసును మధ్యవర్తిత్వానికి పంపాయి.ఈ వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. వినియోగదారుల రక్షణ చట్టం-1986 అనేది ప్రైవేట్ ఆర్బిట్రేషన్ నిబంధనలకు అతీతంగా వినియోగదారులకు అదనపు రక్షణ కల్పిస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసును ఏడాదిలోగా పరిష్కరించాలని ద్వారక జిల్లా వినియోగదారుల ఫోరమ్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది.


## ఆ రెండు చట్టాల గురించి ఒవైసీ చదవాలి

### : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



పాస్‌పోర్ట్‌ను పౌరసత్వంతో ముడిపెడుతూ ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఒవైసీ వ్యాఖ్యలు చట్టవిరుద్ధమని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆయన విమర్శించారు. తెలంగాణలో ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో వీరిద్దరి మధ్య చెలరేగిన మాటల యుద్ధం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కించింది.తెలంగాణలో ఓటరు జాబితాల సవరణ ప్రక్రియపై స్పందిస్తూ.. తుది జాబితాలో పేర్లు లేని పక్షంలో సదరు వ్యక్తుల పౌరసత్వంపై కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు సందేహాలు తలెత్తే అవకాశం ఉందని, పాస్‌పోర్ట్ ఉన్నప్పటికీ ఇబ్బందులు ఎదురవుతాయని ఒవైసీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలపై కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. "పాస్‌పోర్ట్ అనేది పౌరసత్వానికి తిరుగులేని ఆధారమని విదేశాంగ శాఖ స్పష్టం చేయనప్పటికీ, అది భారత పౌరులకు మాత్రమే అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం జారీ చేసే అత్యంత కీలకమైన పత్రం" అని ఆయన పేర్కొన్నారు. బారిస్టర్ కోర్సు చదివిన ఒవైసీ, పౌరసత్వ చట్టం-1955, పాస్‌పోర్ట్ చట్టం-1967లను మరోసారి అధ్యయనం చేసి మాట్లాడాలని కిషన్ రెడ్డి సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల్లో అనవసర ఆందోళనలను సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ఈ తాజా వివాదం తెలంగాణ రాజకీయాల్లో పత్రాల పరిశీలన, ఓటరు జాబితా సవరణ, పౌరసత్వం వంటి సున్నితమైన అంశాలపై చర్చను మరోసారి తెరపైకి తెచ్చింది.

## 'సర్'ను సీరియస్ గా తీసుకోండి: కేటీఆర్



మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు.రాష్ట్రంలో వికాసం పోయి విధ్వంసం, విషాదం మాత్రమే మిగిలాయని కేటీఆర్ మండిపడ్డారు. కేసీఆర్ కిట్ పోయి కరెంటు కోతలు వచ్చాయని.. రైతుబంధు పోయి 'రాహుల్ బంధు' వచ్చిందని ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలకు పాతర వేసి, కుంభకోణాల జాతర నడిపిస్తున్నారని ఆరోపించారు. మహేశ్వరంలో కార్యకర్తల జోష్ చూస్తుంటే సబితా ఇంద్రారెడ్డి గెలుపు, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరడం తథ్యమనిపించిందన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి ఉన్నా.. జనం మాత్రం 50 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్‌నే తలుచుకుంటున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బంగాళాఖాతంలో కలవడం పక్కా అని జోస్యం చెప్పారు.కార్యకర్తలే కథానాయకులై కదం తొక్కితే ప్రతి బూత్‌లో బీఆర్ఎస్‌కే మెజారిటీ వస్తుందని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల యుద్ధానికి ఇప్పటి నుంచే కేడర్ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సర్ ప్రక్రియను సీరియస్ గా తీసుకోవాలని... అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

### ముగ్గురు సీఎంల రహస్య సమావేశంలో

## ఏ ఒప్పందాలు జరిగాయి?: హరీశ్ రావు



కర్ణాటకలో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు (చంద్రబాబు, రేవంత్ రెడ్డి, డీకే శివకుమార్) జరిపిన రహస్య సమావేశంలో ఏ ఒప్పందాలు జరిగాయని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. కర్ణాటకలో సీఎంలు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కూడా లోపలికి రానీయకుండా నలుగురు మాత్రమే కూర్చుని ఏం చర్చించారో ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు తీవ్ర నష్టం కలిగించేలా కర్ణాటకలో నవేలి, ఆంధ్రప్రదేశ్‌లో గుండ్రేవుల ప్రాజెక్టులు ముందుకు వెళుతుంటే, మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'చారిత్రక ఒప్పందం' అంటూ సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.గతంలో గుండ్రేవులను బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని... కానీ ఇప్పుడు ఏపీ సీఎం తన 'శిష్యుడు' రేవంత్ తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాడనే ధీమాతో మళ్లీ ఆ ప్రాజెక్టును తీసుకురావడం జరుగుతోందని ఆరోపించారు. ఆర్డీఎస్‌కు స్పష్టమైన నీటి కేటాయింపులు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించిన హరీష్ రావు... రేవంత్ రెడ్డికి నీటి వాటాలపై కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. గత 60 ఏళ్లలో కాంగ్రెస్ సగటున 4 టీఎంసీలు మాత్రమే తెచ్చుకుంటే, బీఆర్ఎస్ పాలనలో ప్రతి ఏడాది 44 టీఎంసీల చొప్పున అనుమతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు."మనకు రావాల్సిన 968 టీఎంసీలలో 830 టీఎంసీలకు అనుమతులు తెచ్చుకున్నాం. ఇంకా 138 టీఎంసీలు రావాలి. రేవంత్ రెడ్డి తెలంగాణను ముంచే ముంపు మేస్త్రి కావద్దు" అని వ్యాఖ్యానించారు.

# మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎస్ ఐ ఆర్ అవగాహన సదస్సు లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 27:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎస్ ఐ ఆర్, బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, శంభీపూర్ రాజు,మాజీ ఎమ్మెల్యేలు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, జైపాల్ యాదవ్, అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేష్, రాజేందర్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో, పట్లోళ్ల యువకిశోరం కౌశిక్ రెడ్డి తో పాటు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయంపై పూర్తి నమ్మకం కలుగుతోందని అన్నారు. మహేశ్వరంలో మరోసారి బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని, సబితా ఇంద్రారెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రస్తుత





పాలనపై విమర్శలు చేస్తూ సంక్షేమ పథకాల అమలులో వెనుకడుగు పడిందని, రైతులు, మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్య, సాగునీరు, విద్యుత్, రైతు సంక్షేమం, గురుకులాలు, జిల్లాల అభివృద్ధి వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు.
తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి మరియు సంక్షేమం లక్ష్యంగా పనిచేశామని పేర్కొన్నారు. తెలంగాణ భవిష్యత్తు కోసం కార్యకర్తలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని డిజిటల్ రూపంలో విస్తృతంగా నిర్వహించాలని, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి కార్యకర్తకు పార్టీ తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డులు అందజేస్తామని తెలిపారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతి బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి విజయానికి కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం మండలంలోని బిఆర్ఎస్ గ్రామ సర్పంచులు ఫ్యూచర్ సిటీలో విలీన తీర్మానం చేయాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్

( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 27:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్,ఆధ్వర్యంలో ఫ్యూచర్ సిటీ లో మహేశ్వరం మండల కొన్ని గ్రామాల బిఆర్ఎస్ కు చెందిన సర్పంచులు తమ గ్రామ పంచాయతీలను విలీనం తీర్మానం చేయాలి కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన కార్యక్రమం చేస్తూండగా పోలీసులు అరెస్టు చేసి వ్యక్తిగత పూజిపై వదిలిపెట్టారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి సహకారంతో ప్రపంచంలో అత్యంత ప్రాధాన్యత పొందుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం చేపడుతున్న సమయంలో కొందరు
బిఆర్ఎస్ నాయకులు అడ్డుపడడం అభివృద్ధికి కృషి చేస్తున్న వారిపై దుష్ప్రచారం చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ తరఫున హెచ్చరించడం జరిగింది మహేశ్వరం మండలం బీఆర్ఎస్ సర్పంచులు తమ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఫ్యూచర్ సిటీలో విలీన తీర్మానాలు మండల అభివృద్ధి అధికారికి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో మహేశ్వరం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య, ఫ్యూచర్ సిటీ జేఏసీ



చైర్మన్ వత్తుల రఘుపతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, మండల కోఆర్డినేటర్ మల్లేష్ యాదవ్,మాజీ ఎంపిటిసి సభ్యులు పాండు నాయక్, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్, శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ జావిద్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ ఏపూరి నరసింహ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గదగుటీ జంగయ్య ముదిరాజ్, ఎర్ర యాదగిరి, శశికాంత్ రెడ్డి, లోకేష్ రెడ్డి, పుట్లగారి చందు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాకి శివరామకృష్ణ ముదిరాజ్, పినమౌని శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# జూలై 10న ఆర్ బివిఆర్ఆర్ మహిళా కళాశాల స్నాతకోత్సవం

హైదరాబాద్, జూన్ 27: రాజా బహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాల 15వ స్నాతకోత్సవం జూలై 10వ తేదీన నారాయణగూడ లోని కళాశాల ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జె. అచ్యుతదేవి తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హైదరాబాద్ మహిళా విద్యా సంఘం కార్యదర్శి ప్రొఫెసర్ ఎం.ముత్యంరెడ్డి, కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ సుదర్శన్ రెడ్డి, కళాశాల కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ బి. మంజుల, వైస్ ప్రిన్సిపల్ సిందూరిలతో కలిసి ప్రిన్సిపాల్ స్నాతకోత్సవ వివరాలను వెల్లడించారు. 2024-25 విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీలో ఉత్తీర్ణత సాధించిన 302




మంది విద్యార్థులకు డిగ్రీ సర్టిఫికెట్స్ ను అందజేయనున్నట్లు తెలిపారు. చదువులో అత్యుత్తమంగా రాణించిన 17 మంది విద్యార్థినీలకు స్వర్ణ పతకాలను అందించనున్నట్లు తెలిపారు. స్నాతకోత్సవ వేడుకలకు మల్కాజిగిరి పోలీస్




కమీషనర్ బి. సుమతి ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, ఓయు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ ప్రధానం చేస్తారని తెలిపారు.

# నేర నియంత్రణలో సాంకేతికతను మరింత వినియోగించాలి: సీపీ డా. తరుణ్ జోషి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:-
ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి, ఐపీఎస్ మోకిలా పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అక్కడి పోలీసు వ్యవస్థ పనితీరును సమగ్రంగా సమీక్షించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న పరిపాలనా విధానాలు, కేసుల నిర్వహణ, రికార్డుల నిర్వహణ తీరు, సిబ్బంది విధి నిర్వహణతో పాటు స్టేషన్‌లోని ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందితో సమావేశమై సమర్థవంతమైన పోలీసింగ్‌కు అవసరమైన పలు అంశాలపై మార్గనిర్దేశం చేశారు.
ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించే విధంగా పోలీసులు క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాలని కమిషనర్ సూచించారు. గ్రామాలు, కాలనీలు, ప్రధాన రహదారులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ నేరాలకు అవకాశమే లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ బీట్ విధులు, పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ పర్యవేక్షణను కట్టుదిట్టం చేయడంతో పాటు ఆస్తి నేరాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ తనిఖీలు



నిర్వహిస్తూ నేరగాళ్ల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తించే వ్యవస్థను అమలు చేయాలని తెలిపారు.దర్యాప్తు నిర్వహించే అధికారులు డిజిటల్ పోలీసింగ్ విధానాలపై పూర్తి నైపుణ్యం సాధించాలని కమిషనర్ పేర్కొన్నారు. కేసులకు సంబంధించిన సమాచారం, పత్రాలను నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, దర్యాప్తుకు అవసరమైన ప్రకటనలు, రిమాండ్ పత్రాలను స్వయంగా రూపొందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే ఈ-సాక్షి యాప్‌ను సమర్థవంతంగా ఉపయోగించి కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు.ప్రజల్లో చట్టాలపై అవగాహన పెంచడం కూడా పోలీసుల బాధ్యతేనని పేర్కొన్న కమిషనర్, మాదకద్రవ్యాల నివారణ, సైబర్ మోసాలపై అప్రమత్తత, రోడ్డు భద్రత వంటి అంశాలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీలో చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్, చేవెళ్ల ఏసీపీ బి. కిషన్, మోకిలా ఎస్‌హెచ్‌వో శ్రీనివాస్ రెడ్డి తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# షాబాద్ గిరిజన తాండాలో ఘనంగా ముగిసిన సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు





మెదక్,జూన్27(హైద్రాబాద్ ఎస్టేట్):
మెదక్ జిల్లా,టేక్మాల్ మండల పరిధిలోని షాబాద్ గిరిజన తాండాలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈసందర్భంగా ఉదయాన్నే ఆలయ ప్రాంగణంలో మహారాష్ట్ర పూజారి శేఖర్ మహారాజ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించిన ఆలయంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను ప్రతిష్టించారు.ఉదయం వేద బ్రాహ్మణ పండితులచే ఆలయం వద్ద హోమం పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం అన్నదివాస్ మంత్ర హోమం,కనక దివాస్ హోమం,మండప దేవత హోమం తదితర పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలు తిలకించడానికి మండల పరిధిలోని ఆయా తండాలకు చెందిన గిరిజన భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి సేవాలాల్ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లూనావత్ ప్రభు,ఉప సర్పంచ్,బానావత్ దర్యా నాయక్, విద్యుత్ శాఖ జూనియర్ లైన్మెన్ రమావత్ శంకర్ నాయక్, గ్రామ పాలకవర్గం సభ్యులు, ఆయా తండాల పెద్దలు,వసురామ్ నాయక్,రమేష్,లునావత్ శంకర్,తుకారం,కిషన్ నాయక్,గ్రామ పంచాయతీ ఎలక్ట్రీషియన్ పరశు రామ్ నాయక్,ఆయా తండాల యువతీ, యువకులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చిన భక్తులకు గత మూడు రోజులుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బొడ్రాయి ప్రతిష్ఠాపనలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జూన్ 27:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బాలాపూర్ డివిజన్‌లో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ,బీజేపీ పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,బీజేపీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పెద్దలు వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షించే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత,సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.గ్రామాల అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలేజ్ బస్సుల భద్రతపై ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక తనిఖీలు



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం పరిధిలోని షేరిగూడలో ఉన్న శ్రీ ఇందు ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో విద్యార్థుల సురక్షిత ప్రయాణాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. జితేందర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల బస్సులను సమగ్రంగా పరిశీలించడంతో పాటు డ్రైవర్లు, విద్యార్థులు, యాజమాన్యానికి రహదారి భద్రతపై సూచనలు అందించారు.మొత్తం 13 బస్సులను పరిశీలించిన అధికారులు వాహనాల సాంకేతిక పరిస్థితి, అవసరమైన అనుమతి పత్రాలు, భద్రతా పరికరాలు, ప్రభుత్వ నిబంధనల అమలును పరిశీలించారు. తనిఖీల్లో డ్రైవర్లు యూనిఫాం ధరించకపోవడం, బస్సుల్లో సహాయక సిబ్బంది లేకపోవడం, కొంతమంది డ్రైవర్లు అధిక వయస్సు కలిగి ఉండటం, కొన్ని వాహనాల్లో టైర్లు అరిగిపోవడం, ఇండికేటర్లు, బ్రేక్ లైట్లు సరిగా పనిచేయకపోవడం, ఒక బస్సులో అత్యవసర నిష్క్రమణ ద్వారం లేకపోవడం, మరికొన్ని బస్సుల్లో ఎమర్జెన్సీ హ్యామర్లు అందుబాటులో లేకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి. ఈ లోపాలన్నింటినీ వెంటనే సరిచేసి ప్రతి బస్సుకు సహాయకుడిని నియమించాలని, డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించాలని, అన్ని భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థులు మరియు డ్రైవర్లకు తరచూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసులు కళాశాల యాజమాన్యానికి సూచించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రాణ భద్రతకు ఎలాంటి రాజీ ఉండదని, విద్యాసంస్థలు నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ సురక్షిత రవాణా వ్యవస్థను కల్పించడం తమ బాధ్యతగా భావించాలని స్పష్టం చేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER · తెలుగు దిన పత్రిక · hyderabadestate.co.in
28 ఆదివారం జూన్ 2026

## రంగారెడ్డి జిల్లాలో హార్టికల్చర్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ అధికారులకు కలెక్టర్ కీలక దిశానిర్దేశం



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:-
రంగారెడ్డి జిల్లాలో ఉద్యానవన రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ శాఖ పనితీరు, భవిష్యత్ ప్రణాళికలు, అమలులో ఉన్న కార్యక్రమాలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వేగంగా చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని ఉద్యాన పంటల సాగు విస్తరణ, ఆధునిక వ్యవసాయ విధానాల ప్రోత్సాహం, గ్రీన్‌హౌస్‌లు, షేడ్‌నెట్‌లు, పండ్ల తోటలు, కూరగాయల సాగు, పూల సాగు వంటి రంగాల్లో మరింత పురోగతి సాధించేలా కార్యాచరణ చేపట్టాలని తెలిపారు.అలాగే, ఉద్యానవన పంటల ఉత్పత్తి పెంపుతో పాటు రైతుల ఆదాయం పెరిగేలా సాంకేతిక సలహాలు అందించాలని, ప్రభుత్వ ప్రోత్సాహక కార్యక్రమాలను పారదర్శకంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పథకం అర్హులైన రైతులకు సమయానికి చేరేలా పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. కీర్తి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి కుమారి శ్రీలత, ముఖ్య ప్రణాళిక అధికారి (సీపీఓ) సౌమ్య, ఉద్యానవన శాఖ జిల్లా అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లంచం కేసు.. మహిళా తహసీల్దార్ ఇంట్లో డైమండ్లు, డబ్బు




హైదరాబాద్ ఎస్టేట్ సబ్ ఎడిటర్ తిరిగి అశోక్
అసలు ఏం జరిగింది:
రూ.30 లక్షల లంచం కేసులో శామీర్‌పేట్ తహసీల్దార్ సుచరిత పట్టుబడ్డారు. నిన్న ఏసీబీ అధికారులు ఆమె ఇంట్లో రైడ్ చేశారు.
రైడ్‌లో బయటపడ్డవి - మొత్తం రూ.5.05 కోట్ల ఆస్తులు:

1. రూ.1.2 కోట్ల విలువైన డైమండ్లు - సర్టిఫికెట్‌తో సహా దొరికాయి
2. బంగారం
3. 3 ఫ్లాట్లు, 2 ఓపెన్ ప్లాట్లు, వ్యవసాయ భూమి
4. రూ.12 లక్షల నగదు
5. రూ.38 లక్షల బ్యాంక్ డిపాజిట్లు
6. రెండు కార్లు

ప్రస్తుతం: తహసీల్దార్ సుచరిత జ్యూడిషియల్ కస్టడీలో ఉన్నారు.
ఒక తహసీల్దార్ స్థాయి ఉద్యోగి దగ్గర ఇన్ని కోట్ల అక్రమ ఆస్తులు బయటపడటం షాకింగ్. రూ.30 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోయి, తవ్వేకొద్దీ రూ.5 కోట్ల ఆస్తులు బయటపడ్డాయి. లంచం ఎంత పెద్ద సిస్టమ్ ప్రాబ్లెమ్‌గా మారిందో చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. ACB రైడ్స్ వల్ల ఇలాంటి కేసులు బయటికి వస్తున్నాయి.

## భాష్యం రామకృష్ణ విద్యాసంస్థలలో అవినీతి, అక్రమ దందాలు.....

### నిలదీసి,ప్రశ్నించిన విద్యార్థి సంఘాలు....

### పోలీసుల పహారలో భాష్యం విద్యాసంస్థలు....



నేడు హైదరాబాద్ పరిధిలో నాగోల్ భాష్యం బ్లూమ్స్ విద్య సంస్థ లో ఓ కుటుంబం జనవరిలో అడ్మిషన్ అడగగా ఇద్దరికీ నాలుగవ తరగతి ఆరవ తరగతి లలో డబ్బులు కట్టి మరీ అడ్మిషన్ తీసుకుంటా అన్నా కూడా అప్పుడు మాట ఇచ్చి తీరా పాఠశాల ఓపెన్ అయిన తర్వాత సీట్లు అయిపోయాయి మీ దళితులకు సీట్లు లేవని చెప్పి అవమానపరచడమే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును ఆగం చేసిన ఘనత భాష్యం రామకృష్ణ విద్యా సంస్థలకు ఉన్నదని చెప్పి నేడు విద్యార్థి సంఘాలు భాష్యం విద్యాసంస్థలను ముట్టడించాయి మేము ఒకటి డిమాండ్ చేస్తా ఉన్నాం. పేద ప్రజలకు మధ్యతరగతి కుటుంబాలను చూసి కనీసం గౌరవ మర్యాదలు లేకుండా కేవలం డబ్బే సంపాదనగా ఒక ఎజెండాగా పెట్టుకొని తల్లిదండ్రుల నుంచి విచ్చలవిడిగా అక్రమ డబ్బులు ఫీజులు వసూలు చేసుకుంటూ భాష్యం విద్యాసంస్థలు నడుస్తున్నాయి విద్యాశాఖ అధికారులు తక్షణమే భాష్యం విద్యాసంస్థల మీద తనిఖీలు చేపట్టి విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని చెప్పి డిమాండ్ చేస్తా ఉన్నాం కనీసం స్పందన లేకుండా భాష్యం పాఠశాలను పోలీసు నిర్బం

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పాత విధానంలోనే కొనసాగించాలి

### ప్రభుత్వం తక్షణమే బకాయిలు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి

### బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రం అందజేసిన గుజ్జ సత్యం



హైదరాబాద్, జూన్ 27: తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్‌ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యపై వినతిపత్రం సమర్పించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని గతంలో అమలైన పాత విధానంలోనే కొనసాగిస్తూ, పెండింగ్‌లో ఉన్న నిధులను తక్షణమే విడుదల చేయించేలా రాష్ట్ర ప్రభుత్వంపై బీసీ కమిషన్ ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గుజ్జ సత్యం మాట్లాడుతూ, ఉన్నత విద్య పేద, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల హక్కు అని, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం వారి విద్యాభవిష్యత్తుకు జీవనాడిగా నిలుస్తోందని అన్నారు. విధాన మార్పులు, నిధుల జాప్యం కారణంగా వేలాది మంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, విద్యాసంస్థలు కూడా తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇంకా విడుదల కాకపోవడంతో విద్యార్థులపై ఫీజుల భారం పెరిగిందని, అనేక కుటుంబాలు అప్పులు చేసి పిల్లల చదువులు కొనసాగించే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. విద్యను ఆర్థిక స్థోమతతో ముడిపెట్టే పరిస్థితి ఏర్పడితే సామాజిక న్యాయ స్ఫూర్తికే విఘాతం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇటీవల ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశంపై తెలంగాణ హైకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, పెండింగ్ బకాయిలు, అమలు విధానంపై వివరణ కోరడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తోందని గుజ్జ సత్యం పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ప్రజాస్వామ్య పాలనకు తగదన్నారు.

ప్రభుత్వం వెంటనే:


- పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను పూర్తిగా విడుదల చేయాలి.
- పాత విధానంలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నిరంతరాయంగా అమలు చేయాలి.
- విద్యార్థులపై ముందస్తు ఫీజుల భారం పడకుండా స్పష్టమైన చర్యలు తీసుకోవాలి.
- విద్యాసంస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా సమయానుకూలంగా నిధులు విడుదల చేయాలి.

బీసీ కమిషన్ రాజ్యాంగబద్ధ సంస్థగా ప్రభుత్వం దృష్టికి ఈ సమస్య తీవ్రతను తీసుకెళ్లి విద్యార్థుల ప్రయోజనాలను పరిరక్షించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని గుజ్జ సత్యం కోరారు.
ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తికి ఊతం.. కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన ఐఏఎస్ అధికారి



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:-
ఇబ్రహీంపట్నం: మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యమని, స్వయం సహాయక సంఘాల మహిళలు ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని మరింత అభివృద్ధి సాధించాలని రంగారెడ్డి ఏసీఎల్బీ డా. కిరణ్మయి కొప్పిసెట్టి (ఐఏఎస్) సూచించారు. ఇబ్రహీంపట్నం పురపాలక సంఘం, మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాల యూనిఫాం కుట్టు కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ నారాయణ, జిల్లా మిషన్ కోఆర్డినేటర్ అశోక్‌తో కలిసి కుట్టు కేంద్రం పనితీరును పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకుని పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వంపై నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ప్రియాంక, వార్డు అధికారి పవన్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ జానకి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేయాలి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:–
రంగారెడ్డి జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సవ్యసాచి గోష్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన వివిధ శాఖల పనితీరును పరిశీలించి, ప్రభుత్వ సేవలు అర్హులైన ప్రతి కుటుంబానికి వేగంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ ద్వారా ప్రజా సేవల అందజేతలో విశేష పురోగతి నమోదైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధించిన ఫలితాలను కొనసాగిస్తూ, ఇంకా పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో తరచూ పర్యటిస్తూ, నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ కొనసాగించాలని స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం, సంక్షేమం వంటి కీలక రంగాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచడం, అర్హుల నుంచి వచ్చిన వినతులను వేగంగా పరిష్కరించడం అధికారుల ప్రధాన బాధ్యతగా పేర్కొన్నారు.




రంగారెడ్డి జిల్లాలో 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన జిల్లా కలెక్టర్‌తో పాటు అన్ని శాఖల అధికారులను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అభినందించారు. ఇదే నిబద్ధతతో భవిష్యత్తులో కూడా సేవలు అందించాలని, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను ప్రజల ప్రయోజనాలకు ఉపయోగించాలని సూచించారు. వినూత్న ఆలోచనలతో రూపొందించే కార్యాచరణల ద్వారా రంగారెడ్డి జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో అమలవుతున్న కార్యక్రమాల పురోగతిని వివరించగా, వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరును ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారు. అనంతరం వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొని భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

## గంజాయి అక్రమ రవాణాకు బ్రేక్.. రూ.56 లక్షల విలువైన సరుకు పట్టివేత

### టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి.. అంతర్రాష్ట్ర గంజాయి ముఠా గుట్టురట్టు

### పైలట్ కారుతో గంజాయి రవాణా.. పోలీసుల ఉచ్చులో నలుగురు

### ఒడిశా నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలింపు విఫలం.. నలుగురు పట్టివేత

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:–
ఒడిశా నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మార్గంలో భారీ మొత్తంలో గంజాయిని అక్రమంగా తరలిస్తున్న అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల ముఠాను షంషాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఆదిబట్ల పోలీసులతో కలిసి ఛేదించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో రెండు వాహనాలను నిలిపి పరిశీలించగా, వాటిలో 110 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని, రెండు కార్లు, నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ.56 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు. ప్రాథమిక విచారణలో నిందితులు ఒడిశాలో తక్కువ ధరకు గంజాయిని సేకరించి మహారాష్ట్రలో అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నట్లు వెల్లడైంది. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేందుకు ఒక వాహనాన్ని ముందుగా పంపిస్తూ హెచ్చరికలు అందించే విధానాన్ని అనుసరించడంతో పాటు, టోల్‌ప్లాజాల వద్ద గుర్తింపు తప్పించుకునేందుకు నకిలీ నంబర్ ప్లేట్లు ఉపయోగించినట్లు విచారణలో తేలింది. ఇంటర్నెట్ ఆధారిత కాలింగ్ ద్వారా పరస్పరం సంప్రదింపులు జరిపినట్లు కూడా అధికారులు గుర్తించారు. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారులు, సరఫరాదారుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టాయి. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,




అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ బాటిళ్లలో వాటర్ క్యాన్లల్లో పెట్రోల్ విక్రయం..?

### నిబంధనలను తుంగలో తొక్కుతున్న పెట్రోల్ బంక్‌పై చర్యలు ఎప్పుడు?

### ప్లాస్టిక్ బాటిళ్లలో పెట్రోల్ విక్రయం..! ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

### నిబంధనలు గాలికొదిలిన పెట్రోల్ బంక్..? అధికారుల చర్యలు ఎప్పుడు?

### భద్రతకు బైబై... ప్లాస్టిక్ బాటిళ్లలో పెట్రోల్ అమ్మకాలపై ఆందోళన చట్టాలకు సవాల్ విసురుతున్న పెట్రోల్ బంక్..?

### సమగ్ర విచారణకు ప్రజల డిమాండ్

### ప్రాణాల కంటే లాభాలే ముఖ్యమా..? హయత్‌నగర్‌లో డివిజన్ కుంట్లూర్ రోడ్ భారత్ పెట్రోల్ బంక్ విక్రయాలపై వివాదం







హైదరాబాద్ ఎస్టేట్ ప్రదినిధి హయత్ నగర్
హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని భారత్ పెట్రోల్ బంక్‌లో ప్లాస్టిక్ బాటిళ్లలో పెట్రోల్ విక్రయిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రజల భద్రతను పక్కనపెట్టి, ప్రభుత్వ నిబంధనలను గాలికొదిలేస్తూ పెట్రోల్ విక్రయాలు కొనసాగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత మండే స్వభావం కలిగిన పెట్రోల్‌ను ప్లాస్టిక్ బాటిళ్లలో నింపి విక్రయించడం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. పెట్రోలియం ఉత్పత్తుల విక్రయంలో కఠినమైన భద్రతా ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. పెట్రోల్‌ను అనుమతించబడిన సురక్షిత కంటైనర్లలో మాత్రమే అందించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, కొందరు వినియోగదారులకు నేరుగా ప్లాస్టిక్ బాటిళ్లలో వాటర్ క్యాన్ లలో పెట్రోల్ నింపి ఇస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ వ్యవహారం కేవలం నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే చర్యగా భావిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు, గత కొంతకాలంగా ఈ విధానం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ అగ్ని ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ వ్యవహారాన్ని తేలికగా తీసుకోవద్దని ప్రజలు కోరుతున్నారు. పెట్రోల్ వంటి ప్రమాదకర పదార్థాలను ప్లాస్టిక్ బాటిళ్లలో నిల్వ చేయడం, రవాణా చేయడం వల్ల పేలుళ్లు, అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు గుర్తు చేస్తున్న మరో విషాదకర విషయం ఏమిటంటే, గతంలో హయత్‌నగర్ ప్రాంతంలో జరిగిన ఒక అమానుష ఘటనలో కొంతమంది యువకులు పెట్రోల్ బంక్ నుండి పెద్ద మొత్తంలో పెట్రోల్ సేకరించి ఒక వృద్ధుడిపై పోసి తగలబెట్టిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండాలంటే పెట్రోల్ విక్రయాలపై కఠిన నియంత్రణలు అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం, సివిల్ సప్లై శాఖ, అగ్నిమాపక శాఖ, పెట్రోలియం భద్రతా సంస్థలు పలుమార్లు భద్రతా మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ వాటిని కొందరు వ్యాపార సంస్థలు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ప్రాణ భద్రత కంటే లాభాలకే ప్రాధాన్యం ఇస్తున్నారనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు తక్షణమే పెట్రోల్ బంక్‌లో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను వెలికితీయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు తేలితే పెట్రోల్ బంక్ యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్‌లపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు సంబంధించిన అంశంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని సామాజిక కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖలు మేల్కొని అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాయా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది





## మహేశ్వరం వేదికగా బీఆర్ఎస్ బలోపేతానికి పిలుపు..

### సభ్యత్వ నమోదు, ఓటరు జాబితాపై కేటీఆర్ కీలక సూచనలు





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జూన్ 27:–
రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గంలో బీఆర్ఎస్ నిర్వహించిన సభ్యత్వ నమోదు, ఓటరు అవగాహన సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలువురు ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభలో మాట్లాడిన కేటీఆర్, మహేశ్వరం ప్రాంతంలో కార్యకర్తల స్పందన చూస్తుంటే పార్టీకి ప్రజల్లో బలమైన ఆదరణ కొనసాగుతోందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో విజయం సాధించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై విమర్శలు చేసిన ఆయన, సంక్షేమ పథకాల అమలు ఆశించిన స్థాయిలో లేదని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో తమ ప్రభుత్వం విద్య, వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, గురుకుల విద్య, జిల్లా అభివృద్ధి వంటి రంగాలకు ప్రాధాన్యం ఇచ్చి అనేక కార్యక్రమాలు అమలు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి లక్ష్యంగా పనిచేశామని కేటీఆర్ తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను సాంకేతిక పరిజ్ఞానంతో మరింత విస్తృతంగా నిర్వహించాలని, అర్హులైన ఓటర్ల హక్కులు కాపాడే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాలే అంజయ్య, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, క్యామ మల్లేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కురవి శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కమిటీ సభ్యులుగా కాసుల మల్లిఖార్జున్



హైదరాబాద్,జూన్ 27: కురవి శ్రీవీరభద్రస్వామి దేవస్థానం కమిటీ సభ్యులుగా కాసుల మల్లిఖార్జున్ రెండో సారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్ కె.రవీందర్ రెడ్డి, ఈఓ సత్యనారాయణలు మల్లిఖార్జున్ కు శనివారం నియామకపు పత్రాన్ని అందజేశారు. మల్లిఖార్జున్ కాచిగూడలోని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఆయన నియామకం పట్ల మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు గంప చంద్రమోహన్, కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## ఓవర్ లోడింగ్ పై రవాణాశాఖ అధికారులు కఠిన చర్యలు

హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఇరిగి. అశోక్
రాష్ట్రవ్యాప్తంగా క్వారీలు క్రషర్లు వివిధ పారిశ్రామిక సంస్థల నుంచి పరిమితికి మించి సరుకు రవాణా చేస్తున్న ఓవర్ లోడు వాహనాలపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది ఓవర్ లోడు వాహనం పట్టుబడితే సంబంధిత వాహన యజమానిపై చర్యలు తీసుకుంటామని పేర్కొంది ఈ మేరకు సంయుక్త రవాణా కమిషనర్ (జే టి సి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్) చంద్రశేఖర్ గౌడ్ శనివారం కీలక సర్క్యులర్ జారీ చేసింది రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లో ప్రకటించిన గ్రాస్ వెయిట్ దాటకుండా సరుకులు చేయాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని స్పష్టం చేసింది ఈ ఉత్తర్యులను డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్లు జిల్లా రవాణా అధికారులు తమ పరిధిలో అన్ని క్వారీలు కంపెనీలు మైనింగ్ అధికారులకు అందజేయాలని కమిషనర్ ఆదేశించారు

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం




మాచర్ల మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక అనే అంశాలపై ఏ.పీ. రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, వి.పి. సౌత్, మాచర్లలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ ఎస్. శ్రీనివాస కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల బారిన పడకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. హేమాంబర్ రెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్యాభ్యాసంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులతో పాటు లిలివి.పి. సౌత్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శ్రీ సోమయ్య పాల్గొని మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చట్టపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
28 ఆదివారం జూన్ 2026

## డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, విద్యార్థుల విశిష్ట ప్రపంచ రికార్డును అభినందించిన కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి



హైదరాబాద్, జూన్ 28: అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కాచిగూడలోని జీవీఆర్ కరాటే అకాడమీలో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో జీవీఆర్ కరాటే అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, కరాటే విద్యార్థులు భార్గవసాయి, ప్రణీత్, నైతిక్ రెడ్డి, సంజన, తన్వి, చిన్మయి ప్రియలతో కలిసి 36 సెకన్లలో 26 యాపిల్స్‌ను హ్యాండ్ చాప్స్‌తో బ్రేక్ చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఈ విశిష్ట విజయంపై కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, ప్రపంచ రికార్డులో పాల్గొన్న ఆరుగురు విద్యార్థులను అభినందించారు. యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచుతూ క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణను పెంపొందించే సందేశంతో ఈ ప్రపంచ రికార్డు సాధించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కన్నె రమేష్ యాదవ్, జీవీఆర్ కరాటే అకాడమీ బ్లాక్ బెల్ట్స్ అమృత రెడ్డి, గణ సంతోషిణి రెడ్డి తదితరులు డాక్టర్ జి.ఎస్. గోపాల్ రెడ్డి, ప్రపంచ రికార్డు గ్రహీతలను అభినందించి సత్కరించారు.



మునుగోడు శాసనసభ్యుడు ( NLGD )కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన చిలకమర్రి నరసింహ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు వరంగల్, కరీంనగర్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ గారి కుమారుడు వివాహంలో MLA రాజగోపాల్ రెడ్డి, చిలకమర్రి నరసింహ కలిసి భోజనం చేస్తూ మాట్లాడుతూ తమ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని సైతం రాజగోపాల్ రెడ్డి బల్ల గుద్ది తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది పిల్లలు చచ్చిపోతున్నారని తెలంగాణ ఇస్తావా ఇవ్వవా అని నిలదీసిన నీకు కాంగ్రెస్ పార్టీ మంత్రి పదవి ఇవ్వదని త్వరలో టిఆర్ఎస్ గవర్నమెంట్ వస్తుందని కెసిఆర్ గారు మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత కచ్చితంగా మీకు మంత్రి పదవి వస్తుందని బిఆర్ఎస్ లోకి రమ్మని చిలకమర్రి నరసింహా రాజగోపాల్ రెడ్డి ని ఆహ్వానించడం జరిగింది దానికి రాజగోపాల్ రెడ్డి కాలం నిర్ణయిస్తుందని సమాధానం చెప్పాడు

# గుడ్ మార్నింగ్ గడ్డిఅన్నారం“


### – డివిజన్‌లో సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యలపై తక్షణమే స్పందించిన భవాని ప్రవీణ్ కుమార్ గారు.

పదవులతో సంబంధం లేకుండా, ప్రజల ఆరోగ్య రక్షణ మరియు డివిజన్ పరిశుభ్రతే ధ్యేయంగా సాగుతోంది మన మాజీ కార్పొరేటర్ శ్రీ భవాని ప్రవీణ్ కుమార్ గారి నిరంతర సేవ! ఈరోజు ఉదయం “గుడ్ మార్నింగ్ గడ్డిఅన్నారం“ కార్యక్రమంలో భాగంగా భవాని ప్రవీణ్ కుమార్ గారు డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీలలో కాలినడకన పర్యటించారు.
ఈ పర్యటనలో భాగంగా కొన్ని వీధులలో సీవరేజ్ లైన్లు పూర్తిగా నిండిపోయి, రోడ్లపైకి ఓవర్‌ఫ్లో (ూవషవతీఙ్రవ ాజవతీటశ్రీశీష) అవుతున్న సమస్యలను ఆయన స్వయంగా గుర్తించారు. రోడ్డుపై కలుషిత నీరు నిలిచిపోవడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా, దుర్వాసనతో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.
పరిస్థితి తీవ్రతను గమనించిన భవాని ప్రవీణ్ కుమార్ గారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే క్షేత్రస్థాయి నుండి సంబంధిత అధికారులకు ఫోన్ చేశారు. సీవరేజ్ ఓవర్‌ఫ్లో అవుతున్న ప్రాంతాల వివరాలను అందించి, ఎయిర్ టెక్/మ్యాన్‌హోల్ క్లీనింగ్ వాహనాలను పంపి తగిన చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. భవాని ప్రవీణ్ కుమార్ గారి ఫోన్ కాల్ కి అధికారులు సానుకూలంగా స్పందించారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే సిబ్బందిని పంపిస్తామని, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేస్తామని గట్టి హామీ ఇచ్చారు.

`` Team Bhavani Praveen

## నేడే పోలియో డే ఐదు సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు మరవద్దు

హైదరాబాద్ ఎస్టేట్ యాచారం ప్రతినిధి రామాచారి జూన్ 27
యాచారం మండలం లోని అన్ని గ్రామాలలో అన్ని తండాలలో– “ నుండి 52 సంవత్సరాల లోపు పిల్లలందరికి రెండు చుక్కల పోలియో డ్రాప్స్ వేయబడును. మొదటి రోజు (28–06–2026) (ఆదివారం పోలియో బూత్లలో అనగా ప్రతి అంగన్ వాడి కేంద్రం, ఆరోగ్య ఉపకేంద్రం లలో పోలియో డ్రాప్స్ వేయబడును సమయం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంవల వరకు రెండవ ,మూడవ రోజు 29–06–2026 , 30–06–2026.న ఇంటింటికి తిరిగి ప్రతి యొక్క 0 – 5 సంవత్సరాల మొదటి రోజు ఆదివారం – 28–06–2026 న పోలియో డ్రాప్స్ వేయించుకోని పిల్లలందరికి “29.06,2026 30,06,2026“ జవ పోలియో డా)ప్స్ వేయబడును. ఈ కార్యక్రమములో ఆరోగ్య మహిళ కార్యకర్తలు (ఏఎన్ఎంలు)ఆశాకార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది



అందరు పాల్గొంటారు.

తమిళనాడు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు, శ్రీ మాణిక్ ఠాగూర్ గారికి హృదయపూర్వక శు భాకాంక్షలు, టీపీసీసీ ఇన్చార్జిగా ఉన్న సమయంలోమాణిక్ ఠాగూర్ గారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి వచ్చిన సందర్భంలో, ప్రస్తుత రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు గౌరవ శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మాణిక్ ఠాగూర్ గారితో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీరు రాష్ట్ర చీూఖ× ఇన్చార్జిగా ఉన్న సమయంలో నాతో నాత శ్రీనివాస్ చీూఖ× విద్యార్థి సంఘంలో పనిచేసినాడని మాణిక్ ఠాగూర్ గారికి పొన్నం ప్రభాకర్ గారు పరిచయం చేస్తున్న సందర్భంలో దిగిన ఛాయాచిత్రం.



## ఓటర్లకు చైతన్య పరుస్తున్న కూటమి నాయకులు

జీవీఎంసీ 81 వ వార్డు బూత్ నెంబర్ 220 శ్రీ భోగలింగేశ్వర స్వామి కోవెల వీధి, కోట వీధి, అగ్గి మర్రి చెట్టు, మల్ల దొడ్డి తదితర ప్రాంతాల్లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంలో ఓటర్లకు ఓటు ప్రాధాన్యతను, విలువలు, 2002 నుండి ఓట్లు వేస్తున్న ఓటర్లను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సచివాలయ సిబ్బంది బిఎల్ఓ తంగేటి హరికృష్ణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ భోగి లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ శ్రీ సర్వకాంబ దేవస్థానం మాజీ చైర్మన్ కొణతాల కారుబాబు కైచర్ల ప్రకాష్ తదితరులు కలిసి ఇంటింటికి ఓట్లు వివరాలతో కుటుంబ సభ్యులకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఫారమ్ ఇచ్చి అక్కడికక్కడే పూర్తి చేసి బిఎల్ఓ కి అందించడం జరిగిందని, ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై ఉన్న ఆసక్తి ఓట్ల మీద లేదని కేంద్ర ఎన్నికల కమిషన్ టీవీ ద్వారా పత్రికల ద్వారా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం పత్రికా ముఖంగా ప్రకటనలు ఇచ్చినప్పటికీ



చాలామంది ఓటర్లు అవగాహన రహితంగా ఉన్నారని, ముఖ్యంగా అద్దెలకు ఉన్నవారు వేరే ప్రాంతానికి వెళ్లడం జరిగిందని, వారు ఏ ప్రాంతంలో ఉన్నారో తెలియని పరిస్థితి బిఎల్వోలు తలలు పట్టుకుంటున్నారని, ఆ ప్రాంత ప్రజలను అడిగినప్పటికీ కూడా సమాచారం అందించలేకపోతున్నారని మాకు తెలియదని సమాధానం రావడంతో చాలామందికి ఓట్లు ఫారాలు అందించలేకపోతున్నారని ఆవేదన సత్యనారాయణ తెలియజేశారు.
కొణతాల కారుబాబు మాట్లాడుతూ వలస వెళ్లిన ఓటర్లతో చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అయినప్పటికీ వారు సమాచారాన్ని సేకరిస్తున్నామని కారుబాబు అన్నారు.

## సీనియార్టీ ప్రకారం ఉపాధ్యాయుల జాబితాలను విడుదల చేయాలి.....




సదస్సులో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి చినబ్బాయ్



సదస్సు కు హాజరైన ఉపాధ్యాయులు

ఉమ్మడి జిల్లాల కు శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగుల విభజన అనే అంశంపై శుక్రవారం స్థానిక సిఐటియు ఆఫీసులో జరిగిన సదస్సులో, జిల్లా యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమగ్ర సీనియారిటీ జాబితాలను తయారు చేసి, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాశ్వత ప్రాతిపదికన కొత్త జిల్లాలు ఉమ్మడి జిల్లా నుండి వేరవుతున్న సందర్భంగా, ప్రభుత్వం ఉద్యోగులను కూడా శాశ్వత ప్రాతిపదిక విభజన చేయాలని భావిస్తున్న తరుణంలో ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాతిపదికన మూడు జిల్లాల ఉపాధ్యాయుల సమగ్ర సీనియారిటీ జాబితాను వెంటనే విడుదల చేయాలన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 12 క్యాడర్ లలో సుమారు 14 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, వారందరికి క్యాడర్ ల వారీగా సమగ్ర సీనియారిటీ జాబితాలు విడుదల చేసి, నూతన జిల్లాల మండల మరియు జిల్లా విద్యాకార్యాలయాలలో ప్రదర్శించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక పక్క ప్రభుత్వం ఉద్యోగుల విభజన ప్రక్రియను వేగవంతం చేస్తుంటే.. విద్యా శాఖలో మాత్రం నేటికీ అధికారికంగా సీనియారిటీ జాబితాలను ప్రదర్శించక పోవడం సరికాదన్నారు. కాబట్టి వెంటనే ఈ జాబితాలను విడుదల చేసి, జాబితాల సవరణ కు కూడా సమయం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వత్సవాయి శ్రీలక్ష్మి, గౌరవాధ్యక్షులు పంపనబోయిన వెంకటరావు, సహాధ్యక్షులు రొంగలి ఉమాదేవి, జిల్లా కార్యదర్శులు గేదెల శాంతిదేవి, వైరాల రమేష్,గుత్తుల సూర్య ప్రకాష్, ఉప్పాడ రాము, సంతోష్, అడిట్ కన్వీనర్ బయలపూడి దేముడునాయుడు, మరియు అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



